నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 27 | శనివారం, 26 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# రాహుల్‌పై.. మీమ్స్ వార్!

## ఫారెన్ టూర్‌పై గురిపెట్టిన బీజేపీ

- సోషల్ మీడియాలో భారీ మీమ్స్.. స్పెషల్ క్యాంపెయిన్ ప్రారంభం
- లోక్‌సభ ప్రతిపక్ష నేత బాధ్యతలు వదిలి విదేశాలకు వెళ్తున్నారని విమర్శలు
- గతంలో రాహుల్ చేసిన 54 విదేశీ ప్రయాణాలను ప్రస్తావిస్తున్న బీజేపీ
- విదేశీ పర్యటనల ఖర్చులకు ఫండింగ్ ఎక్కడిదని మీమ్స్ ద్వారా ప్రశ్నలు

4

దేశ రాజకీయాల్లో సోషల్ మీడియా వేదికగా మరో డిజిటల్ వార్ మొదలైంది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ఒక భారీ మీమ్స్ క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. రాహుల్ గాంధీ తరచూ వెళ్లే విదేశీ పర్యటనల సమయం, వాటి ఉద్దేశం, ఆ ప్రయాణాల ఖర్చుల ఫండింగ్‌ను ప్రశ్నిస్తూ బీజేపీ శ్రేణులు సోషల్ మీడియాలో మీమ్స్ చేస్తోంది.

# ధైర్యంగా కొట్లాడు.. అండగా ఉంటాం

- బాల్క సుమన్‌తో కేటీఆర్





ప్రజల పక్షాన ధైర్యంగా కొట్లాడు.. పార్టీ అండగా ఉంటుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఎంపీ బాల్క సుమన్‌కు భరోసా ఇచ్చరు. చంచల్‌గూడ జైలు నుంచి విడుదల య్యాక శుక్రవారం బాల్క సుమన్ కేటీఆర్ ను కలిశారు. సుమన్ ఆలింగనం చేసుకుని కేటీఆర్ ధైర్యం చెప్పారు. ఉద్యమ స్ఫూర్తితో ప్రజల పక్షాన ప్రభుత్వంతో ధైర్యంగా పోరాడుతున్నావని అభినందించారు. ప్రతిపక్ష నేతగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నావని, రాబోయే కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇదే తరహా పోరాటం కొనసాగించాలని సూచించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో పాటు పలువురు ఉన్నారు

వాస్తవ తెలంగాణ

# 'ఉపాధి'పై జులై 1న రాష్ట్రవ్యాప్త నిరసనలు



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో వీబీ గ్రామ్‌జీ పథకాన్ని ప్రతిపాదించడాన్ని వ్యతిరేకిస్తూ జూలై 1న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలిపాలని సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుని చ్చాయి. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో ఆయా సంఘాల రాష్ట్ర కార్యదర్శులు పాలడుగు భాస్కర్, తీగల సాగర్, ఆర్ వెంకట్రాములు పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధిని దెబ్బ తీసేందుకే వీబీ గ్రామ్‌జీని తీసుకొచ్చిం దని విమర్శించారు. దీనిపై కేంద్ర సంఘాల భాగంగా రాష్ట్రంలోనూ పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ కార్మికులు, పేద రైతులు, మహిళలు, దళితులు, ఆదివాసులు, ఇతర బలహీన వర్గాలకు ఉపాధి భద్రత, ఆదాయ మద్దతును అందిం చేందుకే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. దాన్ని రద్దు చేయటం వల్ల లక్షలాది గ్రామీణ కుటుంబాల జీవనోపాధి పైనా, మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పైన తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నరేగా స్థానంలో ప్రతిపాదిత వీజీ గ్రామ్‌జీని తీసుకురావటం పెద్ద కుట్రేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలు గ్రామీణ కార్మి కుల, పేదల హక్కులను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు. పాత చట్టంపై దాడి చేయట మంటే.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని పెంచడంతో పాటు వ్యవసాయ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేయటమేనని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటించడానికి, గ్రామీణ భారతదేశ హక్కులను, జీవనోపాధులను కాపాడుకోవడా నికి రైతులు, వ్యవసాయ కార్మికుల ఐక్యత అత్యంత అవసరమని పేర్కొన్నారు. నరేగాను బలోపేతం చేయాలి.. దానికి బడ్జెట్ కేటాయింపులను పెంచాలి.. అర్హులైన అన్ని కుటుంబాలకు ఉపాధికి హామీ ఇవ్వాలి.. వేతనాలను సకాలంలో చెల్లించాలి.. ఉపాధిహామీ వ్యవస్థను బలహీన పరిచే ఎలాంటి చర్యలనైనా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిబండి ప్రసాదరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్బాబు, పైళ్ళ ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.



# మోదీ కేబినెట్.. రీ-షఫుల్!

## కొనసాగుతున్న ఉత్కంఠ

- మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ ఉంటుందా?
- మోడీ కేబినెట్‌లోకి శక్తికాంత దాస్
- ఆర్థిక మంత్రి నిర్మలమ్మకు వేరే శాఖ
- యూపీ ఎన్నికల నేపథ్యంలో మార్పులు
- రాష్ట్రపతిని కలిసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- పెనుమార్పులుంటాయనే ఢిల్లీ వర్గాల టాక్

4

కేంద్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణపై ఉత్కంఠ కొనసాగుతోంది. జూన్ 28 లేదా 29వ తేదీన కేంద్ర మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ముతో మంత్రివర్గ విస్తరణకు అనుకూలమైన తేదీలపై ఆయన చర్చించినట్లు తెలుస్తోంది. కొత్త మంత్రివర్గంలోకి ఆర్బీఐ మాజీ గవర్నర్, ప్రధాని ముఖ్య కార్యదర్శి శక్తి కాంత దాస్‌కు స్థానం దక్కే అవకాశం ఉందని సమాచారం. అలాగే.. ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శాఖ మారుస్తారనే ప్రచారం సాగుతోంది.

# జలవివాదాలు పరిష్కరించుకుందాం

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** తుంగభద్రకు సంబంధించిన అంతర్రాష్ట్ర జల వివాదానికి రాజకీయా లకతీతంగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్ట్ కొత్త గేట్ల ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, కర్నా టక సీఎం డీకే శివకుమార్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుంది. ఇది 33 గేట్ల పునరుద్ధరణ కార్యక్రమం కాదు... మూడు తరాల సమస్యను పరిష్కరించే కార్యక్రమం. లక్షలాది మంది రైతుల సమస్యలను ఈ గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడుతూ మూడు రాష్ట్రాల సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారిస్తారని నమ్ముతున్నాను. రాజోలిబండ డైవర్షన్ స్కీం (ఆర్డీఎస్) కు కేటాయించిన 17.9 టీఎంసీల నీళ్లలో కేవలం 5 నుంచి 6 టీఎంసీలే తెలంగాణ రైతాంగం వాడుకుంటోంది. దాదాపు 10 టీఎంసీల నీళ్లు రావడం లేదు. తుంగభద్రలో మట్టి పేరుకుపోవడంతోపాటు కేటాయిం పుల సమస్యతో అనుకున్న నీరు రాష్ట్రానికి రావడం లేదు. కేంద్ర మంత్రి సమక్ష?ంలో ముగ్గురు సీఎంల మధ్య జరిగిన సమావే శంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని నిర్ణయించాం. కచ్చితంగా ఈరోజు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. పంచాయితీ కావాలా? సమస్య పరిష్కారం కావాలా? అంటే నేను పరిష్కారమే కోరుకుంటా. రాజకీయా లకతీతంగా తుంగభద్ర నదీ ఒడ్డున జరిగిన చర్చలు గొప్ప నిర్ణయంగా మారబో తున్నాయి' అని సీఎం పేర్కొన్నారు. ఈ భేటీతో ఏపీ, తెలంగాణ, కర్నా టకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.



# ఐజీ కాలనీకి త్వరలోనే ఆర్టీసీ బస్సు సర్వీస్!

## రవాణా కష్టాల నుంచి విముక్తి: బొంతు శ్రీదేవి కృషి





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజీ కాలనీ ప్రజల సుదీర్ఘ రవాణా కష్టాలకు త్వరలోనే తెరపడనుంది. కాలనీలో సరైన రవాణా సౌకర్యాలు లేక స్థానికులు, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు.. బొంతు శ్రీదేవి యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు.కాలనీ ప్రజల సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఆర్టీసీ (తెలంగాణ ఆర్ టి సి) ఉన్నతాధికారులతో మాట్లాడి, ఐజీ కాలనీ మీదుగా కొత్త బస్సు రూట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.క్షేత్రస్థాయిలో ఆర్టీసీ అధికారుల పరిశీలన బొంతు శ్రీదేవి యాదవ్ విజ్ఞప్తికి ఆర్టీసీ యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. ఇందులో భాగంగా ఈరోజు ఆర్టీసీ సిబ్బంది మరియు అధికారులు ఐజీ కాలనీని సందర్శించారు. బస్సు ప్రయాణించే వీలున్న మార్గాలను, మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు (రూట్ సర్వే). రూట్ పరిశీలన పూర్తయినందున, అన్ని అనుమతులతో అతి త్వరలోనే ఈ మార్గంలో ఆర్టీసీ బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు కాలనీవాసులకు గట్టి హామీ ఇచ్చారు. కాలనీ ప్రజల హర్షం తమ సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బస్సు రూట్ మంజూరయ్యేలా కృషి చేసిన కాంగ్రెస్ నాయకురాలు బొంతు శ్రీదేవి యాదవ్ గారికి ఐజీ కాలనీ ప్రజలు, స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బస్సు వస్తే తమ ప్రయాణ కష్టాలు తీరుతాయని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పారదర్శక ఓటర్ల జాబితాయే ప్రజాస్వామ్యానికి పునాది

ఉప్పల్ డివిజన్ 330,336,338,349,350 బూత్ లో"సర్" కార్యక్రమాన్ని పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (సర్) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. పారదర్శక ఓటర్ల జాబితాయే ప్రజాస్వామ్యానికి పునాదిగా మారుతుందన్నారు. సర్ తో నిజమైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకోవాలి సూచించారు.ఉప్పల్ డివిజన్ లో ప్రారంభమైన సర్ ను ఈరోజు రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్ పరిధిలోని క్షేత్ర స్థాయిలో పరిశీలించి బీఎల్ఓలకు, బీఎల్ఏలకు తగు సూచనలు చేశారు.సర్ "ప్రక్రియ యొక్క ప్రాముఖ్యత రాష్ట్రంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అత్యంత కీలకమైనదని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు.మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు మనం ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పూర్తి బాధ్యతతో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడికి ఉన్న అతిపెద్ద ఆయుధమన్నారు. పారదర్శకంగా – నిష్పక్షపాతంగా సర్ సవరణ జరిగేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉప్పల్ డివిజన్ లో ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగేలా మన బి ఎల్ ఏ లు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలని కోరారు. అర్హులైన, నిజమైన ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున కూడా ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకునేలా మన ఏజెంట్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.ఓటర్ల సవరణ లేదా నమోదు ప్రక్రియలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి సులభంగా అవగాహన కల్పించేలా మనం సహాయపడాలన్నారు. బాధ్యతలు మన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్యంగా బూత్ లెవల్ ఏజెంట్లు ప్రతి బూత్ పరిధిలో ఇళ్లను సందర్శించి ఓట్ల వివరాలను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్,లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, అలుగుల అనిల్, అల్వాల్ భాస్కర్, జనగాం రామకృష్ణ, సురేష్, లక్ష్మణ్, బాల్రాజ్, అశ్విని, మహంకాళి రాజు,రంగుల శేఖర్, ప్రశాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగూర్ భాష, విజయ్, పావని, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లి చెరువు లో గుర్రపు డెక్కా తొలగింపు.. సహకరించినా జీవన్ రెడ్డి..





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ లోనీ రాంపల్లి చెరువులో గుర్రపు డెక్క శుభ్రపరిచే పనులు పూర్తవడంతో దోమల సమస్య తగ్గే అవకాశం ఏర్పడింది. ఈ సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తికి స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని చెరువు శుభ్రపరిచే పనులను పూర్తి చేశారు. ఇందుకు సంబంధిత అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు ప్రజలు తెలిపారు.అయితే చెరువులో మళ్లీ దోమలు వ్యాప్తి చెందకుండా నిరంతర పర్యవేక్షణతో పాటు అవసరమైన మందుల పిచికారీ వంటి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.అలాగే రాంపల్లి చెరువును మరింత అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా వాకింగ్ ట్రాక్, జాగింగ్ ట్రాక్, పార్కింగ్ సదుపాయం, పిల్లల కోసం ప్లే ఏరియా వంటి సౌకర్యాలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేయనున్నాము కౌకుట్ల జీవన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌకుట్ల జీవన్ రెడ్డి , పంబాల రమేష్, బాలరాజు యాదవ్, పొట్ట విఘ్నేష్, సోమిరెడ్డి, అంకర్ల శ్రీనివాస్, ఈగ చిన్న అంజయ్య, నీల అశోక్, ఈగ లక్ష్మణ్, చీర సాయిలు, గోపాల్, వంశీ, యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షల శిబిరానికి విశేష స్పందన..- ముఖ్య అతిథిగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా...





**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ పాపయ్యనగర్‌లో విన్ విజన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో, ఎస్ ఓ ఎస్ ఫౌండేషన్ సహకారంతో, బాల వికాస సేవా సంస్థ భాగస్వామ్యంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. శిబిరంలో దాదాపు 100 మంది రోగులు ఉచిత కంటి పరీక్షలు చేయించుకుని వైద్యుల నుంచి అవసరమైన సలహాలు, సూచనలు పొందారు. అవసరమైన వారికి తదుపరి చికిత్స కోసం వైద్యులు మార్గనిర్దేశం చేశారు.బాల వికాస సేవా సంస్థ తరఫున కోఆర్డినేటర్లు ఇన్నా రెడ్డి, వినోద్ రెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. కార్యక్రమం విజయవంతానికి స్థానిక కాలనీవాసులు భారతి, బాలుతో పాటు పలువురు విశేష సహకారం అందించారు.

# మల్లాపూర్ లో బింగ్ బ్రియో ప్రైవేట్ థీయేటర్, గేమింగ్ ప్రారంభం లో కప్పెరా సాయికిరణ్ గౌడ్...








**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్లాపూర్ డివిజన్ లో (దీఉఅస్త్రవ దీతీఉశీ) బింగ్ బ్రియో ప్రైవేట్ పార్టీ థియేటర్ ఉగేమింగ్ జోన్ ను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్పర సాయి కిరణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దంతూరి రాజు గౌడ్ కోయగూర బాలరాజ్ వైస్ ప్రెసిడెంట్ జానీ భాయ్ సినియర్ నాయకులు జెమిలా బేగం టిల్లు ముదిరాజ్ నవీన్ మధు యాదవ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అనసూయకు రావి ఆకు చిత్రం..



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** నారాయణఖేడ్ పట్టణానికి విచ్చేసిన ప్రముఖ నటి అనసూయ భరద్వాజ్‌కు వినూత్న కానుకగా రావి ఆకుపై ఆమె చిత్రాన్ని చెక్కి అందమైన ఫ్రేమ్‌లో అమర్చి శుక్రవారం ఆమెకు బహూకరించారు. ఈ ప్రత్యేక కళాఖండాన్ని నారాయణఖేడ్‌కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్ తన సృజనాత్మక నైపుణ్యంతో రూపొందించారు.రావి ఆకుపై అత్యంత సూక్ష్మంగా చెక్కిన ఈ కళాఖండాన్ని చూసిన అనసూయ భరద్వాజ్ ఆనందం వ్యక్తం చేస్తూ శివకుమార్ ప్రతిభను అభినందించారు. వినూత్నమైన ఈ బహుమతి కార్యక్రమానికి హాజరైన పలువురు కళాభిమానులు శివకుమార్ కళను ప్రశంసించారు.

# అర్ధరాత్రి ఇంటి ముందు నిలిపిన బైక్ చోరీ

## గుర్తు తెలియని నలుగురు యువకుల దుశ్చర్య..
## కీసర పోలీసులకు బాధితుడి ఫిర్యాదు






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్ కాలనీ కీసర లో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకున్న బైక్ చోరీ స్థానికంగా కలకలం రేపింది. అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో గుర్తు తెలియని నలుగురు యువకులు ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న పల్సర్ 125 డీటీఎస్-ఐ (నంబర్: ఆ్రా 39 వాచీ 7808) ద్విచక్ర వాహనాన్ని అపహరించారు. శుక్రవారం ఉదయం నిద్రలేచి బయటకు వచ్చిన యజమాని షేక్ షాహీద తన బైక్ కనిపించకపోవడంతో ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు . వెంటనే తన కుమారుడు షేక్ తాహిర్ అహ్మద్ తో కలిసి డయల్-100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను సేకరిస్తున్నారు. దొంగలను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ఇటీవల వరుసగా వాహనాల చోరీలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తమ ద్విచక్ర వాహనాలను భద్రంగా లాక్ చేసి, సాధ్యమైనంత వరకు సీసీ కెమెరాల నిఘా ఉన్న ప్రదేశాల్లోనే పార్క్ చేయాలని పోలీసులు సూచించారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) పై బి ల్ ఏ లకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /.** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమంలో భాగంగా, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈ రోజు ఏడవ వార్డ్ లోని జయలక్ష్మి గార్డెన్స్ లో బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ల్ ఏ ) లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ బి ల్ ఏ లకు దిశానిర్దేశం చేస్తూ, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు లిస్టులో నమోదయ్యేలా చూడాలని,పదేనిమిది ఏళ్లు నిండిన యువతను తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయించాలని,ఎలాంటి అవకతవకలకు, తప్పిదాలకు తావివ్వకుండా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు లిస్టును చెక్ చేయాలని, పేరు లేకపోతే, తప్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సరిచేయించాలని,ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని,ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత బి ల్ ఏ లుగా మీపై ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రతి పోలింగ్ బూత్‌లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి ఓటర్లకు సహాయం అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఏడవ వార్డ్ పరిధిలోని బి ఏల్ ఏ.లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షుడిగా కోణం విట్టల్

**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడిగా శంకరంపేట మండలం చెందిన కోణం విట్టల్ ఎన్నికయ్యారు. నారాయణఖేడ్ నియోజకవర్గం బిజెపి బలోపేతానికి చురుగ్గా పనిచేస్తున్న కోణం విట్టల్ ని పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా ఓబీసీ ఇంచార్జ్ బాధ్యతలు కేటాయిస్తూ శుక్రవారం నియామక పత్రం జారీ చేశారు. ఈ సందర్భంగా కోణం విట్టలు మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించి రానున్న సాధారణ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.



# మాదకద్రవ్యాలకు నై.. క్రీడలకు సై..

## యువతను ప్రోత్సహించే విధంగా సి ఐ గడ్డం మల్లేష్ అడుగులు..
## జీడిమెట్ల పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్
## విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన కుత్బుల్లాపూర్ డీసీపీ కోటిరెడ్డి





**జీడిమెట్ల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** యువత మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల వైపు అడుగులు వేయాలని కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని "క్రీడలకు అవును.. మాదకద్రవ్యాలకు కాదు" అనే నినాదంతో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు నియోజకవర్గ వ్యాప్తంగా విశేష స్పందన లభించింది.

**ఉత్సాహంగా సాగిన పోటీలు.. 42 జట్ల భాగస్వామ్యం**

ఈ టోర్నమెంట్‌లో మొత్తం 42 జట్లు (260 మంది క్రీడాకారులు) అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నాయి. ఇందులో బాలికల విభాగంలో 10 జట్లు, బాలుర విభాగంలో 16 జట్లు, స్థానిక పౌరుల విభాగంలో 16 జట్లు తలపడ్డాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పోటాపోటీగా ఆడి క్రీడా స్ఫూర్తిని చాటారు. పోటీలు ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన ముగింపు సభలో డీసీపీ కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు, రన్నరప్‌గా నిలిచిన జట్లకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

**వ్యసనాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు: ఏసీపీ బాల గంగిరెడ్డి**

కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు చదువుతో పాటు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలను అలవర్చుకోవాలన్నారు. మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.

**ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఎస్‌హెచ్‌ఓ మల్లేష్**

జీడిమెట్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ.. సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారిపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. పోటీలను విజయవంతం చేయడానికి సహకరించిన వివిధ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పౌరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా క్రీడాకారులు, విద్యార్థులందరితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్.. ఆక్రమణలకు చెక్

- **-పేట్ బషీరాబాద్‌లో సర్వే నెం.23 ప్రభుత్వ స్థలానికి రక్షణ చర్యలు**
- **-రూ.100 కోట్లకు పైగా విలువైన భూమి గుర్తింపు**
- **-రెవెన్యూ అధికారుల సర్వే అనంతరం ఫెన్సింగ్ ఏర్పాటు**
- **-15 నెలలుగా సాగిన ప్రజాపోరాటానికి ఫలితం**
- **-ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా అవసరాలకు స్థలం వినియోగించాలని విజ్ఞప్తి**
- **-గత ఆక్రమణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్**

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేట్ బషీరాబాద్ గ్రామ పరిధిలో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు చేపట్టిన చర్యలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. సర్వే నంబర్ 23లో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులు గుర్తించి, స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ ఆస్తి అని పేర్కొంటూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నల్ల జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ, సుమారు రూ.100 కోట్లకు పైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని రక్షించేందుకు అధికారులు ముందడుగు వేయడం అభినందనీయమన్నారు.




ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం గత 15 నెలలుగా నిరంతరంగా పోరాటం చేస్తున్నామని, ఈ అంశంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణానికి జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ మార్చి 2026లో కుత్బుల్లాపూర్ తహసీల్దార్ ద్వారా సంబంధిత శాఖలకు లేఖలు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి భూమిపై సమగ్ర సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఫిర్యాదుల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ తహసీల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది స్థలాన్ని పరిశీలించి, ప్రభుత్వ భూమిగా నిర్ధారించిన అనంతరం రక్షణ చర్యలలో భాగంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో అధికారులు చూపిన చొరవ ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆకుల సతీష్ మాట్లాడుతూ, ప్రజల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రెవెన్యూ అధికారులు స్పందించడం సంతోషకరమన్నారు. స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమిలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు, మిగిలిన స్థలాన్ని పార్కులు, కమ్యూనిటీ సదుపాయాలు, ఇతర ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అదేవిధంగా కుత్బుల్లాపూర్ ప్రాంతంలో గతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బలరాం, ఎల్లస్వామి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో పిల్లల్లో దోమ కాట్ల అలర్జీపై అప్రమత్తంగా ఉండాలి: డా. సాయి సింధు..

**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** వర్షాకాలంలో దోమలు ఎక్కువగా పెరగడం వల్ల పిల్లల్లో పాప్యులర్ ఉర్టికేరియా అనే చర్మ అలర్జీ సమస్య అధికంగా కనిపిస్తోందని శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలో గల రామంతాపురం గేటు వద్ద గల సాన్స్ స్కిన్ హాస్పిటల్ కు చెందిన చర్మవ్యాధి నిపుణురాలు డా. సాయి సింధు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ "దోమలు లేదా ఇతర కీటకాల కాట్లకు పిల్లల శరీరం అతిగా స్పందించడం వల్ల చేతులు, కాళ్లు, ముఖం వంటి భాగాల్లో చిన్న ఎర్రటి దద్దుర్లు, తీవ్రమైన దురద, కొన్నిసార్లు నీటి పొక్కులు కూడా కనిపిస్తాయి. పిల్లలు ఎక్కువగా గోకడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుందని ఆమె వివరించారు. తల్లిదండ్రులు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పిల్లలకు పూర్తి చేతుల దుస్తులు వేయించాలని, దోమ తెరలు సురక్షితమైన మస్కిటో రిపెలెంట్లను ఉపయోగించాలని సూచించారు. "దోమల నియంత్రణ, పరిశుభ్రత పాటించడం ద్వారానే పాప్యులర్ ఉర్టికేరియాను సమర్థవంతంగా నివారించవచ్చని, లక్షణాలు ఎక్కువగా ఉంటే, వెంటనే చర్మవ్యాధి నిపుణులను ఈ (8337000777) నెంబర్ ద్వారా అపాయింట్మెంట్ కొరకు సంప్రదించాలని డా. సాయి సింధు కోరారు.



# మోదీ కేబినెట్.. రీ-షఫుల్!

## కొనసాగుతున్న ఉత్కంఠ



- మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ ఉంటుందా?
- మోడీ కేబినెట్‌లోకి శక్తికాంత దాస్
- ఆర్థిక మంత్రి నిర్మలమ్మకు వేరే శాఖ
- యూపీ ఎన్నికల నేపథ్యంలో మార్పులు
- రాష్ట్రపతిని కలిసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- పెనుమార్పులుంటాయనే ఢిల్లీ వర్గాల టాక్

**వాస్తవ తెలంగాణ** కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఉత్కంఠ కొనసాగుతోంది. జూన్ 28 లేదా 29వ తేదీన కేంద్ర మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ముతో మంత్రివర్గ విస్తరణకు అనుకూలమైన తేదీలపై ఆయన చర్చించినట్లు తెలుస్తోంది. కొత్త మంత్రివర్గంలోకి ఆర్బీఐ మాజీ గవర్నర్, ప్రధాని ముఖ్య కార్యదర్శి శక్తి కాంత దాస్‌కు స్థానం దక్కే అవకాశం ఉందని సమాచారం. అలాగే.. ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శాఖ మారుస్తారనే ప్రచారం సాగుతోంది. ఆమెకు విద్యాశాఖ కేటాయిస్తారనే చర్చ నడుస్తోంది. కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను మళ్లీ మంత్రివర్గంలోకి తీసుకుంటారని,ఎన్‌డీఏకు మద్దతిచ్చిన శివసేనకు చోటు లభించే అవకాశం ఉందనే ప్రచారమూ ఉంది. ఆ పార్టీ ఎంపీ శ్రీకాంత్ షిండేకు మంత్రి పదవి లభించనుందని టాక్ నడుస్తోంది. కొత్త మంత్రుల జాబితాలో ఎంపీలు అరుణ్ గోవిల్, విష్ణుదత్ శర్మ, జనార్ధన్ సింగ్ సిగ్రీవాల్ పేర్లు వినిపిస్తున్నాయి.

### యూపీ ఎన్నికల నేపథ్యంలో..

వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం ప్రస్తుత ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరిని కేబినెట్ నుంచి తప్పించే అవకాశం ఉందని, పంజాబ్‌లో పార్టీ బలోపేతం కోసం రవ్‌నీత్ బిట్టు స్థానంలో తరుణ్ చుగ్‌కు స్థానం కల్పించనున్నట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాదవ్‌తోపాటు మనోహర్ లాల్ ఖట్టర్ శాఖలు మార్చే అవకాశమూ ఉందని, కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్, హర్దీప్ సింగ్ పూరీతోపాటు అరడజను మంది సహాయ మంత్రులను మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా కొనసాగుతోంది.

# తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మేడ్చల్ పట్టణం డివిజన్ 297 పరిధిలో ఓటర్ల జాబితా



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్లి, ఓటర్ల జాబితాను పరిశీలిస్తూ కొత్త ఓట్ల నమోదు ప్రక్రియను చేపట్టారు. ఈ ఓటర్ల నమోదు కార్యక్రమానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ హాజరై,అధికారుల పనితీరును పరిశీలించారు,ఈ సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం,అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి.ప్రస్తుతం డివిజన్ లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో ప్రజలందరూ చురుగ్గా పాల్గొనాలి. ఇళ్ల వద్దకు వచ్చే బిఎల్ఓ అధికారులకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలి. ఓటు నమోదుకు లేదా సవరణలకు అవసరమైన సరైన డాక్యుమెంట్లను అధికారులకు అందించి, మీ ఓటు ఓటర్ల జాబితాలో తప్పిపోకుండా జాగ్రత్తపడాలి అని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ ఎఎమ్సి సాయి మాధురి, బిఎల్ఓ ఇందిరా, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల సిబ్బంది మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయత్రీ మహాయజ్ఞంతో ఆధ్యాత్మిక వాతావరణం

**-బల్‌రెడ్డి నగర్‌లో గాయత్రీ దేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**
**-అఖిల విశ్వ గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో పంచకుండీ మహాయజ్ఞం**
**-గాయత్రీ ధ్యాన సాధనతో సర్వదేవతల అనుగ్రహం లభిస్తుందని గురువుల సందేశం**
**-ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభాగ్యం కోసం ప్రత్యేక సంకల్పం**
**- స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీగా హాజరు**





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** గాయత్రీ దేవి జయంతి సందర్భంగా 131వ డివిజన్ పరిధిలోని బల్‌రెడ్డి నగర్‌లో అఖిల విశ్వ గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో పంచకుండీ గాయత్రీ మహాయజ్ఞం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గాయత్రీ ధ్యాన సాధన కేంద్రం నిర్వాహకులు శ్రీ ఉమేష్ భాయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాయజ్ఞంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ గాయత్రీ ధ్యాన సాధన మనిషి ఆధ్యాత్మిక వికాసానికి మార్గదర్శకమని, గాయత్రీ మంత్ర జపం ద్వారా సర్వదేవతల అనుగ్రహం పొందవచ్చని పేర్కొన్నారు. గాయత్రీ మాత ఆశీస్సులు ప్రజలందరిపై ప్రసరించి సమాజంలో శాంతి, సౌభాగ్యం, సద్భావన నెలకొనాలని సంకల్పం చేశారు. ఈ కార్యక్రమంలో బల్‌రెడ్డి నగర్ అధ్యక్షులు దుర్గారెడ్డి, స్థానిక సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, లింగారెడ్డి, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, రమణారెడ్డి, ప్రసాద్, సంతోష్, భాను, ప్రసాద్‌రావు, వెంకటయ్య, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ఉద్యమకారులు కిషోర్ చారి, స్థానిక డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొని యజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, ఆధ్యాత్మిక సందేశాలతో కూడిన ఉపన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై గాయత్రీ మాత ఆశీస్సులు పొందారు.



# రాహుల్‌పై.. మీమ్స్ వార్!

## ఫారెన్ టూర్‌పై గురిపెట్టిన బీజేపీ.. సోషల్ మీడియాలో భారీ మీమ్స్

- స్పెషల్ క్యాంపెయిన్ ప్రారంభం
- లోక్‌సభ ప్రతిపక్ష నేత బాధ్యతలు వదిలి విదేశాలకు వెళ్తున్నారని విమర్శలు
- గతంలో రాహుల్ చేసిన 54 విదేశీ ప్రయాణాలను ప్రస్తావిస్తున్న బీజేపీ
- విదేశీ పర్యటనల ఖర్చులకు ఫండింగ్ ఎక్కడిదని మీమ్స్ ద్వారా ప్రశ్నలు

దేశరాజకీయాల్లో సోషల్ మీడియా వేదికగా మరో డిజిటల్ వార్ మొదలైంది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ఒక భారీ మీమ్స్ క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. రాహుల్ గాంధీ తరచూ వెళ్లే విదేశీ పర్యటనల సమయం, వాటి ఉద్దేశం, అలాగే ఆ ప్రయాణాలకు అయ్యే ఖర్చుల ఫండింగ్‌ను ప్రశ్నిస్తూ బీజేపీ శ్రేణులు సోషల్ మీడియాను ముంచెత్తుతున్నాయి. జూన్ 25 నుంచి ఊపందుకున్న ఈ సమన్వయ డిజిటల్ ప్రచారంలో.. బీజేపీ జాతీయ విభాగంతో పాటు వివిధ రాష్ట్రాల ఐటీ సెల్స్, పార్టీ నాయకులు చురుగ్గా పాల్గొంటున్నారు. రాహుల్ గాంధీ భారతదేశంలో జరిగే రాజకీయ పరిణామాల కంటే విదేశీ పర్యటనలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారనే కోణంలో వ్యంగ్య మీమ్స్, పోస్టులను వైరల్ చేస్తున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా కీలక బాధ్యతల్లో ఉండి కూడా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారనే విషయాన్ని ఈ మీమ్స్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది కమలదళం.

**వాస్తవ తెలంగాణ**

### మీమ్స్‌పై స్పందించని కాంగ్రెస్..

ఈ ప్రచారంలో భాగంగా.. రాహుల్ గాంధీ ప్రజాప్రతినిధిగా ఉన్న కాలంలో ఇప్పటివరకు కనీసం 54 సార్లు విదేశీ పర్యటనలకు వెళ్లినట్లు బీజేపీ ప్రతినిధులు గుర్తు చేస్తున్నారు. అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఇటలీ, వియత్నాంతో పాటు యూరప్, మిడిల్ ఈస్ట్‌లోని పలు దేశాలకు ఆయన వెళ్లిన పర్యటనలను ప్రస్తావిస్తున్నారు. వీటిలో కొన్ని అధికారిక పర్యటనలు కాగా, మరికొన్ని అత్యంత రహస్యంగా సాగాయని, ఈ పర్యటనల వెనుక ఉన్న పారదర్శకత ఏంటని ప్రశ్నిస్తున్నారు. అసలు ఈ విదేశీ ప్రయాణాలకు అంత భారీ మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయనే అంశంపై స్పష్టత నివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సరికొత్త మీమ్స్ దాడిపై కాంగ్రెస్ పార్టీ ఇంకా అధికారికంగా ఎలాంటి సుదీర్ఘ వివరణ ఇవ్వలేదు. అయితే, గతంలో రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై విమర్శలు వచ్చిన ప్రతిసారీ కాంగ్రెస్ వాటిని సమర్థించుకుంటూ వచ్చింది. అంతర్జాతీయ వేదికలపై భారత ప్రజాస్వామ్యం, ఇక్కడి పాలనలోని లోపాలను ప్రపంచానికి వివరించడానికే ఆయన విదేశీ పర్యటనలు ఉపయోగపడతాయని కాంగ్రెస్ నేతలు వాదిస్తూ వస్తున్నారు



# బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ బీరంగూడ గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ వారికి ఘన స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు అండగా ఎల్లప్పుడూ బీజేపీ ఉంటుంది-శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో శ్రీ సాయి మేస్త్రి సంఘం అధ్యక్షులు మరియు సంఘ సభ్యులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి కార్మికులకు అండగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయి మేస్త్రి సంఘం ఏర్పాటు చేయడం పై సంతోషం వ్యక్తం చేశారు, నియోజకవవర్గంలో అందరిని కలిసి అందరూ ఒక్కటి గా ఉండాలని సూచించారు, కేంద్ర ప్రభుత్వ ఈ శ్రమ్ కార్డులు పొందడం ద్వారా 2 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన సంవత్సరానికి 436 కడితే మరణించిన తదనంతరం కుటుంబం లోని నామినీకి 2 లక్షల రూపాయలు అందుతాయన్నారు. అలాగే ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ద్వారా సంవత్సరానికి 20 రూపాయలు కడితే ప్రమాదవశాత్తూ చనిపోయిన, శాశ్వత అంగవైకల్యం వచ్చిన బీమా డబ్బులు వస్తాయని తెలియజేస్తూ ఇలా అన్ని పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూసుకుంటామని హామీ ఇచ్చారు, మీకు ఎల్లపుడు అందుబాటులో ఉంటామని ఏ కష్టం వచ్చిన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటెస్టేడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, సంఘం అధ్యక్షులు విశ్వేశ్వర్ రావు, పూర్ణ, దీపాల కొండయ్య, రోశయ్య, వెంకటేశ్వర్లు, అంకమ్మరావు, సామ్యులు మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# 1008 కలశములతో పూజా కార్యక్రమంలో పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లో గల సెవెన్ హిల్స్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన సహస్ర కలశాభిషేకం (1008) కలశములతో జరుగు వారి జ్యేష్టాభిషేకం కార్యకమంలో జూ సత్యనారాయణ, తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్బంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ పద్మావతి గోదాసమెత శ్రీ వెంకటేశ్వర స్వామికి మరియు అమ్మవార్లకు విశేషంగా తిరుమంజనము, జేష్ట మాసంలో స్వామి వారికి జ్యేష్టాభిషేకం జరుగును. పాలు, పెరుగు, తేనే, నెయ్యి, పంచదార, చెరుకు రసం, ఫలహారంలతో, జాజికాయం, లవంగాలు, జాపత్రి,యాలకులు,పచ్చకర్పూరం,కచ్చులం,కస్తూరి, సుగంధ ద్రవ్యములతో స్వామి వారికీ ఈ జేష్టమాసంలో అభిషేకం విశేషంగా జరుగును అని, గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం అని, ప్రజలందరిపైన స్వామి వారి కృప కలుగునని పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వియత్నాం విద్యార్థులకు కృత్రిమ మేధస్సులో శిక్షణ

**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** బూట్ క్యాంపు మెంటర్ గా గీతం అధ్యాపకుడు రెండు వారాల పాటు మార్గదర్శనం.వియత్నాంలోని హోచి మిన్ సిటీ, ట్రూంగ్ కావో డాంగ్ వియెన్ డాంగ్ లో జరిగే కృత్రిమ మేధస్సు లాంచ్ ప్యాడ్ బ్యూట్ క్యాంపుకు మెంటర్, రిసోర్స్ పర్సన్ గా సేవలందించేందుకు గీతం అధ్యాపకుడిని ఆహ్వానించారు. గీతం స్కూల్ ఆఫ్ సీఎస్ఈ లోని ఏఐ ఒ డీఎస్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ నిరంజన్ అప్పస్వామి, జూన్ 22 నుంచి జూలై 4 వరకు వియత్నాంలో పర్యటిస్తున్నారు. ఈ రెండు వారాల అంతర్జాతీయ విద్యా కార్యక్రమం, గీతం అధ్యాపకుల నైపుణ్యానికి, విద్యా నాయకత్వానికి ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న గుర్తింపును ప్రతిబింబిస్తుంది. వియెన్ డాంగ్ లో డాక్టర్ నిరంజన్ అప్పస్వామి పాల్గొనడం ఇది ఆరవసారి. ఇది ఈ రెండు సంస్థల మధ్య సహకార సంబంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ఆయన అందించిన నైపుణ్యాన్ని, కృషిని గుర్తించి, వియత్నాంలోని విద్యార్థులతో తన జ్ఞానాన్ని, అనుభవాన్ని పంచుకోవడానికి గీతం నాయకత్వం ఆయనను అనుమతించింది.72 గంటల ఆచరణాత్మక శిక్షణతో కూడిన ఏఐ లాంచ్ ప్యాడ్ బూట్ క్యాంప్, విద్యార్థులకు కృత్రిమ మేధస్సును ప్రాథమిక స్థాయి నుంచి పరిచయం చేయడానికి రూపొందించారు. దీని ద్వారా వారు కోడింగ్ లేదా గణితంలో విస్తృతమైన ముందస్తు పరిజ్ఞానం అవసరం లేకుండానే వాస్తవ ప్రపంచ ఏఐ అప్లికేషన్లను నిర్మించగలుగుతారు. ఓపెన్-సోర్స్ సాధనాలు, ఆచరణాత్మక అనువర్తనాల ద్వారా అనుభవపూర్వక అభ్యాసానికి ఈ కార్యక్రమం ప్రాధాన్యత ఇస్తుంది.ఈ బ్యూట్ క్యాంప్ పాఠ్య ప్రణాళిక నాలుగు అభ్యాస దశలుగా



విభజించారు. ఏఐ ప్రాథమిక సూత్రాలు (విజువల్ లెర్నింగ్ -- కోడింగ్ అవసరం లేదు), పైథాన్, మెషిన్ లెర్నింగ్ ఫండమెంటల్స్, ప్రాక్టికల్ ఏఐ అప్లికేషన్స్, ఏఐ ప్రాజెక్ట్ డెవలప్ మెంట్, డిప్లాయిమెంట్ వంటివి. ఈ మాడ్యూల్స్ ద్వారా, ఈ బూట్ క్యాంపులో పాల్గొనేవారు వాస్తవ-ప్రపంచ ఏఐ పరిష్కారాలను నిర్మించడం, పరీక్షించడం, అమలు చేయడంలో ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతారు.డాక్టర్ నిరంజన్ అప్పస్వామి ఒక విశిష్ట సైబర్ సెక్యూరిటీ పరిజ్ఞాన నిపుణుడు, అంతర్జాతీయ విద్యావేత్త, అకడమిక్ సభ్యుడు. ఆయన ఇప్పట వరకు 22 పాఠ్య పుస్తకాలను రచించారు. ప్రస్తుతం ఐ ట్రిపుల్ ఈ సైబర్ సెక్యూరిటీ స్పెషల్ టెక్నికల్ కమ్యూనిటీ (ఎస్టీసీ)కి కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన లింక్డ్ ఇన్ యొక్క 'ది సైబర్ డిఫెండర్', 'టీచింగ్ బియాండ్ ది టెక్స్ట్ బుక్' న్యూస్ లెటర్లకు సంపాదకుడిగా కూడా ఉన్నారు. అంతేగాక, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై బాగా పట్టు సాధించి, ప్రముఖ వక్తగా పేరు పొందారు.డాక్టర్ నిరంజన్ అంతర్జాతీయ విద్యా భాగస్వామ్యాన్ని గీతం నాయకత్వం ప్రశంసించింది. ఇటువంటి అవకాశాలు అధ్యాపక సభ్యుల నైపుణ్యాన్ని, విజయాలను గుర్తించడమే కాకుండా, విశ్వవిద్యాలయం యొక్క ప్రపంచవ్యాప్త గుర్తింపును, విద్యా ప్రతిష్టను కూడా పెంచుతాయని అభిలషిస్తున్నారు. అంతర్జాతీయ సహకారాలను పెంపొందించడానికి, బోధన, పరిశోధన, ఆవిష్కరణలలో శ్రేష్ఠతను ప్రోత్సహించడానికి గీతం నిబద్ధతను ఇది తెలియజేస్తోంది.

# దర్గాగా చెరువు తూము నాలా కబ్జా మౌనం వహిస్తున్న ఇరిగేషన్ శాఖ ఆందోళనలో కొల్లూరు గ్రామస్తులు



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు నియోజకవర్గం,తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు గ్రామంలోని ఫ్రీడమ్ చెరువుకు సంబంధించిన కొన్ని ఏళ్లుగా సహజంగా ప్రవహిస్తున్న తూము నాలాను కొందరు రాత్రికి రాత్రే మూసివేసినట్లు గ్రామస్తులు ఆరోపించారు.సర్వే నంబర్లు 13, 14 మద్య గా కొన్ని ఏళ్లుగా నీటి ప్రవాహానికి మార్గంగా ఉన్న ఈ తూము నాలాను మూసివేయడంతో నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి, సమీపంలోని పంట పొలాలు నీట మునిగినట్లు రైతులు తెలిపారు. దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాత్రికి రాత్రే తూము నాలాను మూసివేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని, గతంలో ఉన్న విధంగానే తూము నాలా ప్రవాహాన్ని పునరుద్ధరించాలని రైతులు డిమాండ్ చేశారు. ఓ ప్రముఖ రాజకీయ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అండతోనే ఈ ఆక్రమణ జరిగిందని బాధితులు ఆరోపిస్తున్నారు.ఇది కేవలం పంట పొలాల సమస్య మాత్రమే కాదని, రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్న సహజ నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి గ్రామానికి వరద ముప్పు ఏర్పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి తూము నాలాను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# జేపి కాలని డివిజన్ సమస్యల పరిష్కారాని ముందడుగు

## సత్వర పరిష్కారా దిశగా మాజీ యంపిపి యాదగిరి యాదవ్ అడుగులు



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ** జెపి కాలనీ డివిజన్ లో ప్రజలు నిత్యం ఏదుర్కోంటున్న డ్రైనేజీ మరియు మంచినీటి సమస్యలకు పరిష్కారానికి మాజీ యంపిపి యాదగిరి యాదవ్ నడుంబిగించారు. జేపి కాలనీ డివిజన్ పరిదిలోని బండలగూడలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న డ్రైనేజీ మరియు మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కారించెందుకు స్థానిక ప్రజల తో కలిసి సమస్యత్మాక ప్రాంతాలను మాజీయంపిపి యాదగిరి యాదవ్ పరీశీలించారు.ప్రజలు ఏదుర్కోంటున్న సమస్యలపై యాదగిరి యాదవ్ ప్రజలు పడుతున్న భాదలను ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయారు .డ్రైనేజీ మరియు మంచినీటి సమస్యలతో ప్రజలు పడుతున్న భాదల పట్ల యాదగిరి యాదవ్ అవేదన వ్యక్తం చెసారు.ఎవీబొూ ాజు ప్రేమ్ కూమార్ కు ప్రజలు కష్టాలను కళ్ళకు కట్టేలా చూపించారు.పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి బండలగూడ ప్రజలు పడుతున్న ఇబ్బందుల ను క్షుణంగా వివరించారు. జేపి కాలనీ డివిజన్ పరిదిలోని అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి యాదగిరి యాదవ్ తక్షణమే సమస్యల పరిష్కారం కోసం కృషి చెస్తానన్నారు.

# పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ** అమీన్ పూర్ డివిజన్ పరిధిలో ఒక కోటి 51 లక్షల రూపాయలతో మూడు పార్కుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ పార్కులు ప్రజల ఆరోగ్యానికి. భవిష్యత్తు తరాల ఆనందానికి చిరునామాగా నిలుస్తాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ కాలనీ, హెచ్ఎంటి శిల్ప లేఔట్ కాలనీ, పిఎన్ఆర్ కాలనీలలో

ఒక కోటి 51 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పార్కుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లలో గల



ప్రతి పార్కు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పార్కుల అభివృద్ధి ద్వారా ప్రజలకు ఆహ్లాద వాతావరణంలో పాటు పచ్చదనం పెరగడంతో పాటు కాలనీలలో స్వచ్ఛమైన గాలి లభిస్తుందని తెలిపారు. ప్రతి పార్కులో పిల్లలకు ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమాల్లో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ సురేష్, డి ఈ వెంకటరమణ, పార్కుల విభాగం మేనేజర్ సతీష్, మాజీ కౌన్సిలర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్, జగదీష్, కృష్ణ, మహదేవ రెడ్డి, రాములు, బిజిలి రాజు, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం పండుగ కార్యక్రమంలో పాల్గొన్న పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ** పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురంలో నిర్వహించిన పవిత్ర మొహర్రం కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు మొహర్రం సందర్భంగా తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొహర్రం త్యాగం, ధర్మం, న్యాయం, మానవతా విలువలకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో సోదరభావం, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరమేశ్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పటాన్‌చెరులో కాట సుధా ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ సమావేశం

**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ** మహిళల రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని మహిళా కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మహిళా కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం బాలాజీ గార్డెన్స్‌లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ ముఖ్య సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి జాతీయ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి కమలాక్షి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు ఽ టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంజలితో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో మహిళా కాంగ్రెస్ సంస్థను గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడం, మహిళల భాగస్వామ్యాన్ని పార్టీ కార్యక్రమాల్లో పెంపొందించడం, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మహిళా కాంగ్రెస్‌ను మరింత పటిష్ఠం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని



పిలుపునిచ్చారు.అదేవిధంగా మహిళలకు శాసనసభలు, పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును కేంద్ర ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. మహిళల రాజకీయ సాధికారతకు ఈ బిల్లు కీలకమని, ఇప్పటికే చట్టరూపం దాల్చిన ఈ బిల్లును ఆలస్యం చేయకుండా అమలు చేసి మహిళలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక మొహర్రం పర్వదినం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు, గంగా జమున తెహజీబ్ సంస్కృతికి మొహర్రం ప్రతీక అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం పర్వదినం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకులు షకీల్ ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ త్యాగ నిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం. పీర్ల రూపంలోని అమరవీరుల సంస్మరణం అన్ని మతాల ఐక్యతకు సఖ్యతకు చిహ్నం మొహర్రం అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, మిరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.




# మొహరం వేడుకలలో పాల్గొన్న పిఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ,మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ లో జరిగిన మొహర్రం వేడుకలలో తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి పవిత్ర మాసం మరియు ముస్లింల నూతన సంవత్సర ఆరంభం. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు, మహమ్మద్ ప్రవక్త మనవడైన హజరత్ ఇమామ్ హుసైన్, ఆయన కుటుంబ సభ్యుల త్యాగాలను మరియు ధర్మ పోరాటాన్ని స్మరించుకుంటూ (సంతాప దినాలుగా) జరుపుకునే ఒక ముఖ్యమైన






మాసం.మొహర్రం పండుగ అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిదంగా మొహర్రాన్ని "పీర్ల పండుగ" అని కూడా పిలుస్తారు.త్యాగాల స్మరణ: కర్బలా యుద్ధంలో అమరులైన ఇమామ్ హుసైన్, ఇతర వీరులకు ప్రతీకగా హస్తాకృతి కలిగిన "పీర్లను" అలంకరించి, భక్తిశ్రద్ధలతో ఊరేగింపులు నిర్వహిస్తారు.ఆషూరా (10వ రోజు): మొహర్రం నెలలో పదవ రోజును "ఆషూరా" అంటారు. ఇది చాలా పవిత్రమైన రోజు. షియా ముస్లింలు ఈ రోజున సంతాప ఊరేగింపులు నిర్వహిస్తూ, మాతం (ఛాతీని బాదుకుంటూ విచారం వ్యక్తం చేయడం) జరుపుకుంటారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, పోతుల రాజేందర్,చాట్ల రవి,రాజి రెడ్డి,షరీఫ్,యాసిన్, నిఖిల్, హమీద్, ఫసి, ముస్లిం మత పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో అమీన్ పూర్ బీరంగూడ డివిజన్లు - మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్





**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ** అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని పిజెఆర్, పిఎన్ఆర్, హెచ్ఎంటి శిల్ప కాలనీలలో ఒక కోటి 51 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కుల అభివృద్ధి పనులకు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి శంకుస్థాపనలు చేసిన అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో అమీన్ పూర్ , బీరంగూడ డివిజన్లు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాయని తెలిపారు.

# సినిమా



# క్వీన్ ఈజ్ బ్యాక్

దేవసేన రీఎంట్రీ.. ఫ్యాన్స్ ఫుల్ జోష్! సోషల్ మీడియాలో సందడి!

బాహుబలి 'దేవసేన' గుర్తుందిగా? మన స్వీటీ అనుష్క శెట్టి చాలా రోజుల తర్వాత మళ్లీ కెమెరా ముందుకు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన 'బాహుబలి: ది టార్చ్ బేరర్' డాక్యుమెంటరీ కోసం ఆమె ప్రభాస్, రానాతో కలిసి సందడి చేసింది. సోషల్ మీడియాకు, మీడియాకు దూరంగా ఉంటున్న అనుష్కను ఇలా సడన్‌గా స్క్రీన్‌పై చూసేసరికి అభిమానుల ఆనందానికి అవధులు లేవు. మన క్వీన్ ఈజ్ బ్యాక్ అంటూ నెటిజన్లు పండగ చేసుకుంటున్నారు. తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన సినిమా 'బాహుబలి'. రాజమౌళి చెక్కిన ఈ అద్భుత దృశ్యకావ్యం బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. అయితే, తాజాగా ఈ సినిమాకు సంబంధించిన విశేషాలతో 'బాహుబలి: ది టార్చ్ బేరర్' అనే స్పెషల్ డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. దీని ప్రమోషన్స్ కోసం చిత్ర యూనిట్ వదిలిన ఒక వీడియో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. చాలా సంవత్సరాల తర్వాత ప్రభాస్, అనుష్క, రానా ముగ్గురూ ఒకే చోట కూర్చొని ముచ్చట్లు పెట్టడం ఫ్యాన్స్‌కు కంటి నిండా నవ్వును తెచ్చింది. ఇక పాత రోజులను గుర్తుచేసుకుంటూ వీరు చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ముఖ్యంగా అందరి దృష్టి అనుష్క పైనే పడింది. ఎందుకంటే 'ఘాటి' సినిమా తర్వాత ఆమె ఎక్కడా పెద్దగా కనిపించలేదు. అలాంటిది ఇప్పుడు ఇలా మెరవడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. స్వీటీ నవ్వితే షూటింగ్ బంద్: ఈ వీడియోలో ప్రభాస్ మన స్వీటీ (అనుష్క) గురించి ఒక గమ్మత్తైన సీక్రెట్ లీక్ చేశాడు. 'అనుష్క ఒక్కసారి నవ్వడం స్టార్ట్ చేస్తే.. అరగంట పైనే నవ్వుతుంది' అందుకే ఆమె రోజు సెట్స్‌కి వచ్చేటప్పుడు.. ఈరోజు ఎలాగైనా నవ్వకూడదు అని గట్టిగా అనుకుని వచ్చేది. ఎందుకంటే తను నవ్వితే షూటింగ్ ఆగిపోతుంది, దానివల్ల అంత పెద్ద సెట్ వేసిన నిర్మాతకు నష్టం వస్తుందని భయపడేది" అంటూ ప్రభాస్ నవ్వుతూ చెప్పుకొచ్చాడు.



# బ్లాక్ బ్యూటీగా రుక్మిణి!

తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కన్నడ ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్ తన సహజసిద్ధమైన నటనతో, హోమ్లీ లుక్స్‌తో మెప్పించిన ఈ బ్యూటీ, తాజాగా చేసిన ఒక స్టైలిష్ ఫొటోషూట్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. బ్లాక్ కలర్ డీప్ వినెక్ రిబ్బెడ్ కార్డిగాన్ టాప్‌లో మెడలో సింపుల్ గోల్డ్ చైన్ ధరించి ఆమె ఇచ్చిన క్లాసీ అండ్ గ్లామరస్ పోజులు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం..

## ట్రెండీ లుక్‌లో మురిపిస్తున్న ముద్దుగుమ్మ:

రుక్మిణి వసంత్ తన లాంగ్ హెయిర్‌ను ఫ్రీగా వదిలేసి, కెమెరా వైపు చూస్తూ ఇచ్చిన కిల్లింగ్ స్మైల్ కుర్రాళ్ల మనసులను దోచుకుంటోంది. ఇక ఈ ఫొటోషూట్‌లో రుక్మిణి స్టైలింగ్ చాలా డిఫరెంట్‌గా ఉంది. ఆమె వేసుకున్న బ్లాక్ బటన్‌డౌన్ టాప్ క్రింది బటన్స్ ఓపెన్ చేసి ట్రెండీ అండ్ రిలాక్స్‌డ్ సిల్హౌట్ లుక్‌లో ఎంతో కాన్ఫిడెంట్‌గా కనిపించింది. ప్రముఖ ఫొటోగ్రాఫర్ సుజన ఈ బ్యూటిఫుల్ పిక్స్‌ను తన కెమెరాలో బంధించారు.

## కన్నడ ఇండస్ట్రీ నుంచి పాన్ ఇండియా రేంజ్‌కు:

2019లో కన్నడ చిత్రం 'బీర్బల్ త్రయం'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి వసంత్‌కు, 'సప్త సాగరాలు దాటి' సినిమా ఒక బిగ్గెస్ట్ బ్రేక్ ఇచ్చింది. ఇక ఆ సినిమాలో ఆమె పండించిన ఎమోషన్స్ కు విమర్శకుల ప్రశంసలతో పాటు అవార్డులు కూడా వచ్చాయి. ఆ తర్వాత 'బాణదరియల్లి', 'బఘీరా' వంటి చిత్రాలతో తన వైవిధ్యాన్ని నిరూపించుకున్న ఈ నటి.. రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' లో నటిస్తూ పాన్ ఇండియా లెవెల్లో పాపులర్ అయింది.

# డబ్బు వెంట పరిగెత్తొద్దు




- ఆరోగ్యాన్ని బంధాల్ని కోల్పోతున్నాం
- పూరి సందేశం

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ వైవిధ్యమైన ఆలోచనలకు, సరికొత్త ఫిలాసఫీకి వేదికగా నిలుస్తుంది 'పూరి మ్యూజింగ్స్' పాడ్ కాస్ట్. తాజా పాడ్ కాస్ట్ లో పూరి టైమ్ తాలూకా విలువను, ప్రాముఖ్యతను తనదైన శైలిలో వివరించారు. ఈ ప్రపంచంలో డబ్బు కంటే కూడా అత్యంత విలువైనది సమయమని.. పోగొట్టుకున్న డబ్బును మళ్ళీ కష్టపడి సంపాదించవచ్చు కానీ.. చేజారిన కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి తీసుకురాలేమని విశ్లేషించారు. మనుషులు డబ్బు సంపాదించే వేటలో పగలు, రాత్రి కష్టపడుతూ ఆరోగ్యాన్ని, బంధా లను దూరం చేసుకుంటున్నారని.. తీరా బోలెడంత డబ్బు సంపాదించాక దానిని అనుభవించడానికి జీవితంలో టైమ్ మిగలడం లేదని పూరి ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సమయమే నిజమైన కరెన్సీ అని..ఎంత డబ్బు ఇచ్చినా కాలాన్ని కొనలేమని పూరీ నొక్కి చెప్పారు. పూరి జగన్నాథ్ కెరీర్ జర్నీని గమనిస్తే..ఆయన కాలం విలువను కేవలం మాటల్లో చెప్పడమే కాదు.. చేతల్లో చూపిస్తూ 'ఇన్ టైమ్' లోనే ఆశించిన భారీ విజయాలను సాధించారు. పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా వచ్చిన 'బద్రి' సినిమాతో దర్శకుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించిన పూరి.. అతి తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో స్టార్ డైరెక్టర్ హోదాను సొంతం చేసుకున్నారు. వరుసగా ఇండస్ట్రీ హిట్లను అందిస్తూ వందల కోట్ల ఆస్తులను ఆర్జించారు. సినిమా ఇండస్ట్రీలో ఒక స్క్రిప్ట్ రాయడానికి లేదా సినిమా పూర్తి చేయడానికి ఏళ్లకేళ్ల సమయం తీసుకునే రోజుల్లో పూరి మాత్రం కేవలం కొన్ని నెలల వ్యవధి లోనే పక్కా ప్లానింగ్‌తో సినిమాలను పూర్తి చేస్తూ టైమింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు.

# బ్లాక్‌బస్టర్ దిశగా సమంత!

- మా ఇంటి బంగారం సినిమాకు కాసుల వర్షం!
- బంగారానికి పాత సినిమాలు అడ్డుపడతాయా?



ఓవైపు సక్సెస్.. మరోవైపు వరుసగా థియేటర్లలోకి వస్తున్న పాత హిట్ చిత్రాలు. ఆ రెండు పరిస్థితుల మధ్య స్టార్ హీరోయిన్ సమంత నటించిన మా ఇంటి బంగారం బాక్సాఫీస్ జర్నీ ఎలా ఉండబోతుందన్న చర్చ ఇప్పుడు మొదలైంది. తొలి వారం అద్భుతమైన వసూళ్లతో దూసుకెళ్తున్న ఆ సినిమాపై రీ రిలీజ్ ల ఎఫెక్ట్ ఉంటుందా? లేక తన జోరును కొనసాగిస్తుందా? అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మూడేళ్ల బ్రేక్ తర్వాత సమంత సోలోగా లీడ్ రోల్ లో నటించిన చిత్రం మా ఇంటి బంగారం. దర్శకురాలు నందినీ రెడ్డితో ఆమెకు ఇప్పటికే ఓ బేబీ వంటి హిట్ ఉండటంతో ఆ సినిమాపై విడుదలకు ముందే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కాంబినేషన్స్ తో తెరకెక్కిన ఆ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. ఇప్పటికే ఆ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.55.71 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇండియాలో రూ.33.20 కోట్లకు పైగా నెట్, రూ.38.36 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు సమాచారం. విదేశాల్లోనూ సినిమాకు మంచి ఆదరణ లభించడంతో ఓవర్సీస్ మార్కెట్ లో రూ.17 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు వచ్చినట్లు తెలుస్తోంది. వీక్ డేస్ లో కూడా జోరు కొనసాగడం మూవీ టీమ్ లో జోష్ నింపింది. అయితే సినిమాకు వరల్డ్ వైడ్ గా సుమారు రూ.9 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు వినికిడి. దీంతో బ్రేక్ ఈవెన్ సాధించాలంటే దాదాపు రూ.10 కోట్ల షేర్ అవసరమైంది. అయితే కేవలం రెండు రోజుల్లోనే ఆ లక్ష్యాన్ని చేరుకున్న ఆ చిత్రం, ఐదు రోజులు పూర్తయ్యేసరికి రూ.23 కోట్లకు పైగా షేర్ సాధించి బయ్యర్లకు భారీ లాభాలు అందించినటు సమాచారం. దీంతో సినిమా బ్లాక్ బస్టర్ దిశగా సాగుతోందని టాక్ వినిపిస్తోంది. -



# సిట్టింగ్ పోజుల్లో గ్లామర్ షో!

ప్రగ్యా జైస్వాల్ ఫొటోలు ట్రెండింగ్!

గ్లామర్ కి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ప్రగ్యా జైస్వాల్ మరొకసారి హీట్ పుట్టించేలా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు తన అందాలతో ఆకట్టుకునే ఈ ముద్దుగుమ్మ.. తాజా గా మరొకసారి సిట్టింగ్ ఫోజుల తో సెగలు పుట్టించేలా ఫోటోలకు ఫోజులిచ్చింది. సినిమాలలో అవకాశాలు లేకపోతేనేమ్ ఇలా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులకు చేరువలో ఉంటే చాలు అనే రేంజ్ లో ప్రవర్తిస్తోంది.అందులో భాగంగానే తాజాగా షోల్డర్ లెస్ బ్లాక్ వన్ పీస్ వెల్వెట్ డ్రెస్ ధరించిన ఈమె సిట్టింగ్ ఫోజులతో హీట్ పుట్టించేలా ఫోటోలకు ఫోజులిచ్చింది. భిన్న విభిన్నమైన భంగిమలలో అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. మొత్తానికైతే ప్రగ్యా జైస్వాల్ సెగలు పుట్టించేలా ఈ వర్షా కాలం అలాంటి ఫోటోలు షేర్ చేసి మళ్లీ వైరల్ గా మారింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794